



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 276 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | మంగళవారం 9 జూన్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :276 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | TUE 9 JUNE 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

### హాట్ మెటల్ పడి 9మంది సజీవ దహనం

- హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన

- మిగతా 2లో



## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

### అధికారులకు పవన్ ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:** గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఖ్యాఖ్యఅ ఖ్యశ్రీఖ్యఅ) కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో పవన్ సమీక్షించారు.
నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందని పవన్ కల్యాణ్ చెప్పారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకోసారి నమూనాలు

- మిగతా 2లో



## సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- అధికారం కోసం జగన్ ఎన్ని అడ్డదార్లు తొక్కేందుకైనా సిద్ధపడతారన్న కేశవ్
- గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్టీలో గ్రూపులు కడితే పతనం తప్పదని శ్రేణులకు హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. వైసీపీ అధినేత జగన్ ప్రజాస్వామ్యవాది కాదని, అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ లీగల్ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని.. కానీ జగన్ మాత్రం ప్రతిరోజూ లైన్ దాటుతుంటారని ఆరోపించారు. "సిగరెట్ తాగడం ఆరోగ్యంపై ఎంత ప్రభావం చూపుతుందో.. సమాజానికి వైసీపీ అంతకంటే

- మిగతా 2లో

## పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న
- గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత లేదంటూ ఫైర్
- ఆక్వా రైతులకు అండగా ఉంటాం.. కేంద్రంతో మాట్లాడుతున్నామని భరోసా

**పెన్ పవర్ డెస్క్:**పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

**భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు**

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో



గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ

- మిగతా 2లో

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- టీడీపీ అభ్యర్థులుగా సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ
- అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- అభ్యర్థులను శనివారమే ప్రకటించి బీ-ఫారాలు అందించిన చంద్రబాబు
- మిత్రపక్షం జనసేన తరఫున లింగమనేని రమేష్ కూడా నామినేషన్

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన



- మిగతా 2లో

## ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం

## 35కి పెరిగిన మృతులు..

### సునామీ హెచ్చరికలు జారీ




**పెన్ పవర్ డెస్క్:**దక్షిణ ఫిలిప్పీన్స్ ను సోమవారం తెల్లవారుజామున భారీ భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి మృతుల సంఖ్య 35కి పెరగ్గా.. దాదాపు 200 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. మరోవైపు, తీరప్రాంతంలోని పలు నగరాల్లో ఆస్తి నష్టం సంభవించింది. ఈ భూప్రకంపనలకు జనరల్ శాంటోస్ నగరం వణికిపోయింది. ఈ నగరంలో 7 లక్షల మంది జనాభా ఉంటారు. ఇక్కడ ట్యూనా ప్రాసెసింగ్ పరిశ్రమ చాలా పెద్దది. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయం కూడా తీవ్రంగా దెబ్బతింది. తాజాగా సంభవించిన ప్రకృతి విలయాన్ని గత కొన్ని దశాబ్దాల్లో ఫిలిప్పీన్స్‌ను

- మిగతా 2లో

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి
- రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య



- మిగతా 2లో

## కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది



- కేసీఆర్ పంథాలోనే రేవంత్ నడుస్తున్నారని ఎద్దేవా
- పాలమూరు ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదని ధ్వజం
- జాతీయ హోదాపై కాంగ్రెస్ ఆరోపణల తిరస్కరణ
- కిషన్ రెడ్డిని పొలిమేరల్లోకి రానివ్వబోమన్న రేవంత్ వ్యాఖ్యలపై ధ్వజం
- తెలంగాణ ఏమైనా రేవంత్ జాగీరా అంటూ మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:**పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ ఈ ప్రాంత ప్రాజెక్టుల కోసం పోరాడలేదని విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నడిచిన దారిలోనే రేవంత్ సైతం పయనిస్తున్నారని..

- మిగతా 2లో



## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

### తక్షణమే దాడులు ఆపాలన్న భారత్

- పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు
- అంతర్జాతీయ సమాజానికి ఆందోళనకరమన్న భారత్
- దాడులు ఆపాలని సూచన
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన
- దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని హితవు

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన క్షిపణి దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ సమాజానికి అత్యంత ఆందోళనకరంగా మారాయని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జనసేనలో ఆపరేషన్ క్లీన్.. క్రమశిక్షణపై పవన్ ఫోకస్

ఏపీలో అధికార కూటమి ప్రభుత్వంలో కీలకమైన భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీలో ఇప్పుడు సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించి, ఉపముఖ్యమంత్రిగా ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాలా కాలం తర్వాత తన సొంత పార్టీని చక్కదిద్దుకునే పనిని ప్రారంభించారు. పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన పవన్ కొద్దిరోజులుగా ఆ అంశంపై సీరియస్ గా ఫోకస్ చేశారని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవారితోపాటు గ్రూపు రాజకీయాలకు పాల్పడే నేతలకు పవన్ క్లాస్ పీకుతున్నారు. ఇదే లాస్ట్ ఛాన్స్ అనే హెచ్చరికలు పంపుతున్నట్లు చెబుతున్నారు.

**రెండు జిల్లాల కమిటీలు రద్దు**

గత కొద్ది రోజులుగా జనసేన పార్టీ క్షేత్రస్థాయి సమస్యపై పవన్ కళ్యాణ్ ఫోకస్ చేశారని టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వ బాధ్యతలతోపాటు పార్టీ సంస్థాగత నిర్మాణం దెబ్బతినకుండా ఉండేందుకు ఆయన గట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని అంటున్నారు. ఇందులో భాగంగానే రెండు ఉమ్మడి ఒంగోలు, ప్రకాశం జిల్లాల కమిటీలను పూర్తిగా రద్దు చేసినట్లు చెబుతున్నారు. ఆ రెండు జిల్లాల్లో పార్టీ నేతల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న అధినేత పవన్ చాలా కాలం నుంచి చక్కదిద్దుకోవాలని సుతిమెత్తగా చెబుతున్నా, వినిపించుకోకపోవడంతో పార్టీ పదవుల నుంచి తప్పించినట్లు చెబుతున్నారు.

ఆదివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటన పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. కేవలం జిల్లా కమిటీనే కాకుండా, ఆ జిల్లా పరిధిలో నగర, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలన్నింటినీ సమూలంగా రద్దు చేస్తూ అధినేత పవన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నేతల్లో క్రమశిక్షణా రాహిత్యం పెరిగిపోవడం, పార్టీ విధివిధానాలకు భిన్నంగా కొందరు నేతల వైఖరి ఉండటమే దీనికి ప్రధాన కారణమని పార్టీ కేంద్ర కార్యాలయం స్పష్టం చేసింది. నేతల ప్రవర్తన వల్ల క్షేత్రస్థాయిలో కష్టపడే జన సైనికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో పవన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.

**ప్రకాశం జిల్లా కమిటీపై ముందే యాక్షన్**

ఇక నెల్లూరు కంటే ముందే గత నెలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీపై కూడా పవన్ కళ్యాణ్ ఇలాంటి కఠిన నిర్ణయమే తీసుకున్నారని గుర్తు చేస్తున్నారు. ఒంగోలు డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ అధ్యక్షుడిగా ఉన్న ప్రకాశం జిల్లా కమిటీలో అంతర్గత విభేదాలు, నేతల మధ్య సమన్వయ లోపం తీవ్రస్థాయికి చేరడంతో ఆ కమిటీని కూడా రద్దు చేశారని అంటున్నారు. కమిటీలో 28 మంది ఉంటే 56 గొడవలు పడుతున్నారంటూ పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**కేంద్ర కార్యాలయం చేతుల్లోకి పగ్గాలు**

కమిటీలు రద్దయిన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్త కార్యవర్గాలను నియమించేంత వరకు పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయమే నేరుగా చూసుకోనుందని చెబుతున్నారు. సమర్థులైన నేతలకు బాధ్యతలు అప్పగించే వరకు ఆయా జిల్లాల్లో పార్టీ వ్యవహారాలను నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు. దీనివల్ల గ్రూపు రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం ఉంటుందని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. కొంతకాలం నేతల తీరును పరిశీలించిన తర్వాత అందరినీ కలుపుకుని వెళ్లే నాయకులకు బాధ్యతలు అప్పగిస్తారని చెబుతున్నారు.

**పవన్ మార్క్ పాలిటిక్స్**

సాధారణంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రాజకీయ పార్టీ అయినా అంతర్గత గొడవలను పెద్దగా పట్టించుకోదు. కానీ పవన్ కళ్యాణ్ భిన్నమైన శైలిని ప్రదర్శిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తనను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండటంతో పాటు, పార్టీలో క్రమశిక్షణే పరమావధి అని ఆయన సంకేతాలిస్తున్నారని చెబుతున్నారు. అధికార ఉందని ఇష్టానుసారం పనిచేస్తే సొంత పార్టీ వారినైనా క్షమించేది లేదని ఈ నిర్ణయాల ద్వారా పవన్ కళ్యాణ్ హెచ్చరిస్తున్నారని అంటున్నారు. ఈ 'రిపేర్లు' త్వరలోనే మరికొన్ని జిల్లాలకు కూడా విస్తరించే అవకాశం ఉందనే చర్చ జనసేనలో హాట్ పెంచేస్తోందని అంటున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిపమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మృతులు అప్పారావు, ప్రభాకర్‌రావు, కృష్ణ, రమణ, త్రినాథ్, అప్పలరాజు, కుమార్‌గా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు తెలియాల్సి ఉంది. వీరిలో ఐదుగురు విశాఖ స్టీల్ ఉద్యోగులు కాగా.. ముగ్గురు ఒప్పంద కార్మికులని అధికారులు తెలిపారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలను స్టీల్ ప్లాంట్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.

**కేంద్రమంత్రి కుమారస్వామి తీవ్ర విచారం**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదంపై కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులో మాట్లాడానని, అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారని.. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

**స్పందించిన హోంమంత్రి అనిత**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు. విజయనగరం పర్యటనలో ఉన్న మంత్రి.. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన విశాఖకు బయలుదేరారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి సంబంధించి వివరాలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఘటనపై ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు.

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు.

గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం 35కి పెరిగిన మృతులు..

- మొదటి పేజి తరువాయి

తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఒకటిగా చెబుతున్నారు. దీని ప్రభావానికి పలు భవనాలు కుప్పకూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. జనరల్ శాంటోస్‌లో పలు భవనాలు కుప్పకూలాయి. ఓ ముఖ్యమైన వంతెనకు బీటలు ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భూకంపం రాగానే.. ప్రభావిత తీర ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన అధికారులు.. తక్షణమే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. జనరల్ శాంటోస్‌కు నైరుతి దిశగా 8 మైళ్ల దూరంలో 6.2 మైళ్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో 10 అడుగుల ఎత్తున సునామీ అలలు విరుచుకుపడొచ్చని ఫిలిప్పీన్స్ వాసులను హెచ్చరించారు. మరోవైపు ఇండోనేషియా, మలేసియాలో 3 అడుగుల ఎత్తు వరకు సముద్రపు అలలు ఎగసిపడే అవకాశం ఉందని పసిఫిక్ సునామీ సెంటర్ పేర్కొంది. తైవాన్, జపాన్, పపువా న్యూ గినియా కూడా ప్రభావితం కావొచ్చని అంచనా వేశారు. ఫిలిప్పీన్స్ తీరంలో మూడు అడుగుల ఎత్తు వరకు సునామీ అలలు ఎగసిపడ్డాయి.

# సమాజానికి సిగరెట్ కంటే వైసీపీ హానికరం

- మొదటి పేజి తరువాయి

హానికరం" అని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ జగన్ అరాచక పాలన రాకూడదంటే.. 'గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన 93 శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు.

పోలింగ్ బూత్ స్థాయిలో వెనకడుగు వేయకుండా నిలబడిన కార్యకర్తల శ్రమ, ధైర్యమే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమన్నారు. కార్యకర్తల త్యాగాలను మరిచిపోతే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాగించలేదని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గెలిపించుకోవడానికి నేతలంతా కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

పార్టీలో గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదని నేతలను, కార్యకర్తలను పయ్యావుల హెచ్చరించారు. చిన్నచిన్న అలకలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఏవైనా సమస్యలుంటే కొట్లాడైనా పరిష్కరించుకోవాలి తప్ప పార్టీకి దూరం కావొద్దని సూచించారు. "మనం ప్రభుత్వంలో ఉన్నామని నిద్రపోవద్దు.. రాయలసీమ రాజకీయాల్లో ఎప్పుడూ అప్రమత్తత అవసరం" అని పేర్కొంటూ.. టీడీపీ శ్రేణులు ఓటర్ లిస్ట్‌పై పూర్తి పట్టు సాధించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే, తమ కూటమి ప్రభుత్వం రాయలసీమను 'హార్టికల్చర్ హబ్' (ఉద్యానవన కేంద్రం) గా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

- మొదటి పేజి తరువాయి

సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

**రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

**గోదావరి జిల్లాలకు పెద్దపీట**

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**గొడ్డలి పార్టీకి రాజకీయాలు చేసే అర్హత లేదు**

తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేసింది. ఇరు పక్షాలు తక్షణమే దాడులను ఆపి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది. ఈ ఘర్షణలకు ఇప్పటికే 100 రోజులు దాటిపోయాయని, దీనివల్ల అమాయక ప్రజలు అపారమైన మానసిక, శారీరక క్షోభను అనుభవిస్తున్నారని భారత్ పేర్కొంది. ఈ యుద్ధ ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరింది. మరోవైపు ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీ, ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. భారతీయులు ఎవరూ ఇరాన్ ప్రాంతానికి ప్రయాణాలు చేయవద్దని సూచించాయి. ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయ పౌరులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాల ద్వారా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని అత్యవసర అడ్వైజరీ ఇచ్చాయి. ఇప్పటివరకు సుమారు 2,361 మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

- మొదటి పేజి తరువాయి

ఆ కారణంగా కేసీఆర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని ఆమె హెచ్చరించారు. సీఎం రేవంత్‌కు కేవలం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదని అరుణ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆమె పూర్తిగా కొట్టిపారేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు చట్టంలో పెట్టలేదని నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ పొలిమేర కూడా దాటనివ్వబోమని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ తీవ్రంగా మండిపడ్డారు. "పొలిమేర దాటనీయకపోవడానికి తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లలేకనే చుట్టూ భారీ సెక్యూరిటీ పెట్టుకుని

తిరుగుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో రేవంత్‌నే తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను గమనిస్తున్నారని అరుణ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తోందని.. అదే సమయంలో బీజేపీకి ప్రజా మద్దతు క్రమంగా పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో తదుపరి తమ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.

# ఏపీలో రాజ్యసభ ఎన్నికలు... నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు

- మొదటి పేజి తరువాయి

సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడైన విజయ్, గతం ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వెనక్కి తగ్గి క్రమశిక్షణతో పనిచేశారు. ఇదే సమయంలో, కూటమిలోని జనసేన పార్టీ తరఫున లింగమనేని రమేష్ కూడా తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, టీడీపీ అభ్యర్థుల జాబితాలో మహిళలకు స్థానం కల్పించలేదని వైసీపీ విమర్శించింది. జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీలో కూటమికి ఉన్న భారీ సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థుల విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పంచాయతీల సమస్యలపై టీడీపీ ప్రత్యేక సమావేశం 10న

## ప్రతి నెల రెండో బుధవారం టీడీపీ సమీక్షా సమావేశం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 9:** రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశాలు, పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సూచనల మేరకు గూడెంకొత్తవీధి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం ఈ నెల 10వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని స్థలం కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీల సమస్యలు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి నెల రెండో బుధవారం ఇదే తరహా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ యూనిట్ ఇన్‌చార్జీలు, కన్వీనర్లు, కో–కన్వీనర్లు, సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, దేవాదాయ శాఖ, సాగునీటి సంఘాలు, విద్యాశాఖ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# హౌసింగ్ బిల్లులకై 15న ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా



- జనరల్ హౌసింగ్ లబ్ధిదారుల ఖాతాలో బిల్లులు జమ చేయాలి.
- హౌసింగ్ బిల్లులు జాప్యం చేస్తు డబ్బులు వసూలు చేస్తున్న అధికారులు పై చర్యలు తీసుకోవాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, కార్యదర్శి కే నరసయ్య.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 08.** జనరల్ హౌసింగ్ సర్వీసెస్ ఇన్ లబ్ధిదారుల ఖాతాలో బిల్లులు జమ చేయాలని, ఏం జన్మన్ హౌసింగ్ బకాయి వెంటనే విడుదల చేయాలని ఈనెల 15వ తేదీన ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ఎం శ్రీను, కొర్ర నరసయ్య తెలిపారు. ఈ నేపథ్యంలోనే మండలంలో గల స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను అధ్యకతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీఎం జన్మన్ స్కీమ్ ద్వారా హౌసింగ్ లబ్ధిదారులు నేటికి లింటల్, స్లబ్ వేసి 8 నెలలు గడుస్తున్నా హౌసింగ్ అధికారులకు అనేకదపాలు విన్నవించిన నేటికీ బిల్లు మంజూరు చేయటం లేదని, సంబంధిత అధికారులు జాప్యం తగదని, లబ్ధిదారులు నుండి వసూలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనరల్ హౌసింగ్ సర్వే చేసిన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని, ఈ నెల 15వ తేదీన ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే ధర్నాకు హౌసింగ్ లబ్ధిదారులు తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి నారాయణ జి జీనాబంధు, కె డోంబురు, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో హామీల అమలులో వైఫల్యం




వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 08 :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త విమర్శించారు."చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ జంక్షన్ సమీపంలోని ఆమ్కోసా ఫంక్షన్ హాల్‌లో వాసుపల్లి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావే శం నిర్వహించారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కులాలు, మత సంఘాలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనే వానరాల ఆకృ తులను పోలిన వ్యంగ్య వేషధారణల్లో మాస్కు లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడిన వాసుపల్లి గణేష్ కుమార్, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయని, మాజీ ముఖ్యమంత్రి సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని, రైతులకు సమయానికి యూరియా అందక పంటలు నష్ట పోయాయని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అలాగే కేజీహెచ్ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించిం దని గుర్తుచేశారు. గీతం యూనివర్సిటీకి సంబం ధించిన భూవివాద అంశాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల భూములను తిరిగి స్వాధీనం చేసుకుం టామని చెప్పారు. అలాగే కేంద్ర హోంమంత్రి వద్ద జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు ఉందని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, జిల్లా, రాష్ట్ర స్థాయి వైసీపీ నాయకులు, వివిధ వార్డుల ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సగ్గులులో జెడ్పినిధులతో సిసి రోడ్డు నిర్మాణం



సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన బరడ ఎంపిటిసి కోడా నబ్బో, వైసిపి నాయకుడు బాలరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 08.** మండలంలో గల బరడ పంచాయతీ, సగ్గులు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 5లక్షలతో 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు బరడ పంచాయతీ ఎంపిటిసి కోడా నబ్బో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. సగ్గులు గ్రామస్తులు సిసి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నా పరిస్థితుల దృష్ట్యా జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకువెళ్లి సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేశామన్నారు. పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపిటిసి, మాజీ సర్పంచ్ తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎంపిటిసి, మాజీ సర్పంచ్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపతి, రొగ్గు, గాసి, సీతారాం, గోపాల్ రావు, రామో, సర్బీ గురుబారి, ఈశ్వరి, డొమిని, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అగ్నిప్రమాద స్థలాన్ని సందర్శించిన హోం మంత్రి అనిత, ఎం.పీ భరత్

**విశాఖ, పెన్ పవర్, జూన్ 08 :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర అగ్నిప్ర మాద ఘటనపై రాష్ట్ర హోం, విపత్తుల నిర్వ హణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశా ఖపట్నం లోక్‌సభ సభ్యుడు ఎం. భరత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం. పరశురామరాజు సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా ప్రమాదానికి గల కారణాలపై అధికా రులను అడిగి తెలుసుకుని, ఘటనకు సంబం ధించిన వివరాలను సమీక్షించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపా యాలు అందించి, అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. అనంతరం బాధితుల పరిస్థితిపై ఆరా తీసిన ప్రజాప్రతినిధులు, ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ బిల్డింగ్ కమిటీ సభ్యుడు బొత్సా సురేష్ కుమార్, బీజేపీ స్టేట్ మీడియా ప్యానలిస్ట్ కే. నర్సింగరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి రవిరాజ్, జిల్లా కార్యద ర్శి సోంబాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం ఘటనాస్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**విశాఖ దక్షిణం పెన్ పవర్, జూన్ 08 :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర ప్రమాదం లో 8 మంది కార్మికులు మృతి చెందగా, 6 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అధికారుల నుంచి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, సహాయక చర్యలను వేగవంతం చేయా లని ఆదేశించారు. గాయపడిన ఆరుగురిలో ముగ్గురిని కిమ్స్ ఆసుపత్రికి, మరో ముగ్గురిని 7 హిల్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అధికారుల వివరాల ప్రకారం సాయంత్రం 4.15 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం మరిన్ని ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, గాయపడి న వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రమాదా నికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.



## అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో రూ. 20,000

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 8 :** 2026 -- 27 వ్యవసాయ సీజన్ కు ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం అందించే పి.ఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు పెట్టుబడి సాయం కింద 20000 రూపాయలు మూడు విడుదలగా రైతుల ఖాతాలో జమ చేయనున్నట్టు కోటబొమ్మాళి మండల వ్యవసాయ అధికారి సువ్వారి గోవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు అర్హత ఉండి ఈ పథకం పొందని వారు, ఇప్పుడు కొత్తగా భూమి పొందిన వారు ఇప్పుడు మీ గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో గల వ్యవసాయ సహాయకులకు సంప్రదించి మీ భూమి పత్రాలు ఆధార్ కార్డు నెంబర్ కు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అలాగే గతంలో ఇన్కమ్ టాక్స్, ఈకేవైసీ వంటి కారణాలతో లబ్ధి పొందని వారు సంబంధిత పత్రాలను సమర్పించి లబ్ధి పొందాలని ఆయన సూచించారు.

## జిల్లా తైక్వాండో పోటీలలో టెక్కలికి పతకాల పంట




**టెక్కలి, పెన్ పవర్ జూన్ 8 :** టెక్కలి కిషోర్ స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్-2 విద్యార్థులు జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో అద్భుతమైన ప్రతిభ చాటి పతకాలు సాధించారు. శ్రీకాకుళం లోని కళ్యాణ మండపం వేదికగా ఆదివారం జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ సమ్మర్ తైక్వాండో లీగ్ 2026 పోటీల్లో అండర్ 41 కేజీల విభాగంలో శ్రావణి, అండర్ 50 కేజీల విభాగంలో శాండిల్య మౌళి, ఓవర్ 50 కేజీల విభాగంలో హృద్య బంగారు పథకాలు సాధించగా ప్రణవి ,పూజిత్ రజిత పథకాలు సాధించారని కోచ్ జగదీశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన వారికి టెక్కలి చీఫ్ కోచ్ శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ.. వ్యవసాయ అధికారి సూర్య కుమారి..




**చీపురుపల్లి పెన్ పవర్ జూన్ 8 :**రైతు సేవ కేంద్రాల ద్వారా సరఫరా చయబడుతున్న యూరియాను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని సూర్యకుమారి తెలిపారు. సోమవారం నాడు చీపురుపల్లి మండలం పేరు ప గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం ద్వారా సరఫరా చేయబడుతున్న యూరియా కార్డులను సద్వినియోగం చేసుకోవాలి .ఈ సంవత్సరం నుండి రైతాంగానికి యూరియా మరియు డిఎపి వ్యవసాయ శాఖ వారు రూపొందించిన ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఆర్ఎస్కే లో మరియు ప్రైవేటు ఎరువుల దుకాణాలలో సరఫరా చేయబడుతుందని వివరించారు. దీనికి గత సంవత్సరం ఖరీఫ్ లో చేసిన ఈ పంట ఆధారంగా రైతువేసిన విస్తీర్ణంకి సరిపడగా యూరియా మరియు డిఎపి ఎన్ని బస్తాలు ఇవ్వాలో నిర్దేశింపబడుతుంది అన్నారు. ఈ నిర్దేశింపబడిన మొత్తాన్ని మూడు దఫాలుగా నిర్దేశించబడిన ఎరువుల దుకాణాలు ఆర్ఎస్కేలు మరియు పిఎసిఎస్ ల వద్ద రైతు యూరియా కార్డు మరియు ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నంబరు తీసుకొని వెళ్లి యూరియా మరియు డిఎపిని పొందగలరు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు వ్యవసాయ శాఖ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా సమస్యల పరిష్కారమే... ప్రభుత్వ లక్ష్యం...!

- గ్రీవెన్స్ లో 17 వినతులు స్వీకరించిన ఎంపీడీవో, తాసిల్దార్



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 8:** కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు 17 ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, తాసిల్దార్ కె ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులకు వారు తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో భాగంగా రెవెన్యూ సమస్యలపై 8, హౌసింగ్ రెండు, సర్వే రెండు, రేషన్ ఒకటి, విద్యుత్ 1, ఉపాధి హామీ ఒకటి, పోలీస్ 1, పంచాయతీరాజ్ సంబంధించి ఒకటి వచ్చినట్లు వారి తెలిపారు. ఈ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఆదేశించారు. ఎటువంటి సమస్య అయినా సత్వరమే పరిష్కరిస్తే ప్రజలకు అధికారులపై మంచి అభిప్రాయం ఉంటుందని ఈ సందర్భంగా వారు మండల స్థాయి అధికారులకు వివరించారు.

# ఆటలతో చదువుకుందాం గుంజి స్వచ్ఛంద సమస్థ.!

- ప్రీ ప్రైమర్ విద్యార్థులకు
- గుంజీ స్వచ్ఛంద సంస్థ ఆటవస్తువులు వితరణ.

**హుకుంపేట పెన్ పవర్ జూన్ 08 :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం తాడిపుట్టు పంచాయతీ గడుగుపల్లి గ్రామంలో గుంజి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమస్థ ఆర్థిక సహకారంతో గడుగుపల్లి గ్రామ ప్రి ప్రేమార్ అంగన్వాడీ బాలలకు ఆట వస్తువులు అందజేశారు చేశారు.

సంస్థ ప్రతినిధి మర్రి కామేసు, అంగన్వాడీ టీచర్ ఎస్ సుదర్శిని మరియు కె జాన్సీరాణికి,గ్రామ పెద్దలు వి.సూర్యనారాయణ,లక్ష్మయ్యపదల్ , అబ్బాస్ వారి చేతులు మీదుగా అందజేశారు.

ఈసందర్భంగా సంస్థ ప్రతినిధి కామేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం బాలలకు ఆటలతో జ్ఞానం ఆలోచింపచేసే ఆటవస్తువులు ఇవ్వటం జరుగుతుందని అన్నారు.

22రకాల పరికరాల కిట్టు అందజేశాం అని తెలిపారు. ఈ పరికారాలను ఉపయోగించుకొని బాలలను విజ్ఞానవంతులుగా



అంగన్వాడీ టీచర్ తీర్చిదిద్దాలని వారు ఆశాభావం వ్యక్తం. ఈ కార్యక్రమానికి వి సూర్యనారాయణ, టి లక్ష్మయ్య పాడాలు,అబ్బాస్, రాజారావు పడల్,సూరిబాబు, ఎస్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సినిమాలో గిరిజనులను కించపరిచే వ్యాఖ్యలు తొలగించాలి



**దర్శకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 8:** పెద్ది సినిమాలో గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర సంభాషణలు ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించాలని గూడెంకొత్తవీధి మండల పేసా కమిటీ డిమాండ్ చేసింది. అలాగే సినిమా దర్శకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న 'మీకోసం' ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబుకు వినతిపత్రం సమర్పించారు. పేసా మండల అధ్యక్షుడు కొర్ర బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, సినిమాలో ఉపయోగించిన "కొండ నా కొడకా" అనే పదం గిరిజనులను కించపరిచే విధంగా ఉందని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు గిరిజన సమాజ గౌరవాన్ని దెబ్బతీస్తాయని, వెంటనే ఆ సంభాషణను సినిమా నుంచి తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, కార్యదర్శి గబులంగి గణేష్, పేసా కమిటీ సభ్యులు కొర్ర రాంబాబు, నీలకంఠం, ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, వైఎస్సార్సీపీ నాయకులు పాతను లక్ష్మణ్, జేఏసీ నాయకులు నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని వ్యక్తి గెడ్డలో పడి మృతి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 8 :** సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సీతానగరంలో సోమవారం రాత్రి మతి స్థిమితం లేని ఓ వ్యక్తి మొసలి ఖానా గెడ్డలో పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎండ తీవ్రతకు రాత్రిపూట గెడ్డలో స్నానానికి దిగి మృతి చెంది ఉంటాడని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెల్లారితే నీటిపై మృతదేహం తేలి ఉండడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక వీఆర్వో జోగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని నౌపడ ఎస్సై నారాయణస్వామి తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించామని ఆయన అన్నారు.

## సురవరం గ్రామంలో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ జూన్ 8:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా జీకేవీధి మండలం లకవరపు పేట పంచాయతీ పరిధిలోని సురవరం గ్రామంలో సోమవారం భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. భూ రికార్డుల నవీకరణతో రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు, స్పష్టమైన యాజమాన్య ధ్రువీకరణ లభిస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, వీఆర్వో శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, కూటమి నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు. రైతులు భూ హక్కు పత్రాలు అందుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు.

## తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 8 :** కొయ్యూరు మండల తాసిల్దారిగా నూతన బాధ్యతలు స్వీకరించిన కే ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేతలు. సోమవారం వైసిపి మండల పార్టీఅధ్యక్షులు విడిజన అప్పారావు ఆధ్వర్యంలో వైసీపీ నేతలు నూతన తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఒక్కొక్కరు చొప్పున తాసిల్దార్ కు పరిచయం అయ్యారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే స్పందించిన తాసిల్దార్ వాటిని పరిష్కార దిశగా పనిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి, వైసీపీ నేతలు వైసిపి పార్టీ మండల ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, మాజీసర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగేటి ముసిలి నాయుడు, అచ్యుత్, శేఖర్ , పెట్ల గాంధీ, తిరుపతి, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నీలవరంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 8:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం నీలవరం గ్రామంలో రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.గూడెంకొత్తవీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. భూ రికార్డుల నవీకరణ ద్వారా రైతులకు తమ భూములపై స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ బాల మజ్జి, సర్వేయర్ శ్రీనివాస్,బీజేపీ నాయకులు, తాజా మాజీ వార్డు సభ్యులు, పేసా గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం రైతుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

## మేలురకం వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోండి.

- టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జన్ని మాత్య రాజు దొర



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 8 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. కూటమి ప్రభుత్వం.ఏర్పాటు అయ్యాక రైతు సోదరులు అందరికీ తీపి కబురు చెప్పింది.వడ్డీ లేని సబ్సిడీ విత్తనాలు, రైతు సోదరులు అందరు వాటిని వినియోగించుకోవాలిఅని, తక్కువ సమయంలో ఎక్కువ పంట దిగుబడి చేసుకుని అధిక లాభం పొందే మేలురకం .వరి విత్తనాలు సన్నాలు, ఏమ్ టీ 16 లాంటి రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు దొర అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీటీసీ పాడి బాల్లన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు పి,కోటి, సచివాలయం అగ్రికల్చర్ మేడం కే.రాములమ్మ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## విశాఖ ద్వారకా బస్ స్టేషన్‌ను సందర్శించిన ఎం.పీ. భరత్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 08 :** విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ ద్వారకా బస్ స్టేషన్‌ను సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సంద ర్భంగా బస్ స్టేషన్ ప్రధాన ప్రవేశ ద్వారం నుంచి కార్గో పాయింట్ వరకు తనిఖీ చేసిన ఎంపీ, పా ర్సల్ సేవలను మరింత వేగవంతంగా అందించి ప్రజల మన్ననలు పొందాలని అధికారులకు సూచించారు. అలాగే ప్లాట్‌ఫారాలు, స్టాల్స్, బస్సుల పరిశుభ్రత, మరుగుదొడ్ల తదితర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, అధికారులు, ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ద్వారకా బస్ స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏపీఎస్ఆర్టీసీ విశాఖ జిల్లాలో స్త్రీ శక్తి పథకం సమర్థవంతంగా అమలవుతోందని, ఇప్పటివరకు రూ.185 కోట్ల మేర ప్రయోజనాలు అందాయని పేర్కొన్నారు. రోజుకు సుమారు నాలుగు లక్షల మంది ప్రయాణికులకు సేవలం దిస్తున్న విశాఖ జిల్లాకు మరింత సహకారం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు ఎంపీకి స్వాగతం పలికి, బస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను చూపించా రు. సంస్థ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనే జర్ పద్మావతి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ గంగాధర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రాజు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ మేనే జర్లు మరియు విశాఖ జిల్లా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణపై అవగాహన.సీఐ లక్ష్మణరావు




**జి.మాడుగుల. పెన్ పవర్. జూన్ (8)** మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, గంజాయి దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సీఐ లక్ష్మణరావు సూచించారు. సోమవారం జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగర్భ పంచాయతీ రోలంగిపుట్టు, సాడేకు గ్రామాలను సీఐ లక్ష్మణరావు, ఎస్సై సాయిరాం పడాల్, ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి మహిళలపై జరిగే నేరాల నివారణ, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, గంజాయి వినియోగం వల్ల యువత భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఐవీఆర్ఎస్ (×ం=చా) కాల్స్‌పై కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ శాఖల నుంచి వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సరైన సమాచారం అందించాలని, ప్రజా సేవల మెరుగుదలకు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై సాయిరాం పడాల్, ఏపీఎస్పీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## హెల్మెట్ తప్పనిసరి.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు .సీఐ లక్ష్మణరావు



**జి.మాడుగుల. పెన్ పవర్ జూన్ (8)** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సీఐ లక్ష్మణరావు సూచించారు. సోమవారం సాయంత్రం జి.మాడుగుల మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.

అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలతో పాటు చట్టపరమైన కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సాయిరాం పడాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ



**జి.మాడుగుల. పెన్ పవర్.జూన్ (8)** రైతులు ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. జి.మాడుగులలో ఎంపీపీ లోంబోరి అప్పలరాజు, ఏడీఏ ప్రభాకరరావు చేతుల మీదుగా వరి, రాగులు, పచ్చిరొట్టె ఎరువు (జనుము) విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారీ పాత్రుడు మాట్లాడుతూ, లోతు దుక్కులు పూర్తయిన వెంటనే జనుము విత్తనాలు విత్తి, మొక్కలు పెరిగిన తర్వాత భూమిలో కలపడం ద్వారా నేల సారవంతం అవుతుందని తెలిపారు. అలాగే రైతులు ప్రతి సంవత్సరం ఒకే రకం వరి విత్తనాన్ని ఉపయోగించకుండా విత్తన మార్పిడి చేయాలని సూచించారు. రైతులకు 60 శాతం సబ్సిడీపై పవర్ వీడర్లు, టిల్లర్లు, ట్రాక్టర్లు త్వరలో అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో యోగా వేడుకలను విజయవంతం చేయాలి కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 8:**అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 సం దర్భంగా జిల్లాలో నిర్వహించనున్న యోగా వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశిం చారు. ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌కు అనుగుణంగా జిల్లాలో నాలుగు ప్రత్యేక కార్యక్ర మాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సన్నా హక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9, 12, 15, 21 తేదీల్లో జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించా రు. జూన్ 9న ఉదయం 6 గంటలకు శాతవాహ న చివరి బస్‌స్టాప్ సమీపంలోని ఈస్టర్న్ నావల్ కమాండ్ ఆధ్వర్యంలోని ఫ్లీట్ స్పోర్ట్స్ మైదానం లో "ఎక్స్-సర్వీస్‌మెన్" ప్రత్యేక జిల్లా థీమ్‌తో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవీకి చెందిన 300 మంది, ఎన్‌సీసీకి చెందిన 200 మంది, ఎక్స్-సర్వీస్‌మె న్ విభాగానికి చెందిన 50 మంది, జిల్లా అధికా రుల నుంచి 50 మంది పాల్గొని మొత్తం 600 మంది యోగాలో భాగస్వామ్యం కానున్నారని చెప్పారు. కార్యక్రమానికి డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.అలాగే జూన్ 12న రుషికొండలో, జూన్ 15న ముడసర్లోవ గోల్ఫ్ క్లబ్‌లో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఒక్కో కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, పాల్గొనేవారికి అవసరమైన సౌకర్యా లను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జూన్ 21న రాష్ట్రస్థాయి యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో వెయ్యి మందితో భారీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.జిల్లాలో నిర్వహించే అన్ని యోగా కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బం ది, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాలను విజయవం తం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, టూరిజం అధికారిణి మాధవి, ఆయుష్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాజ్యసభ అభ్యర్థి చింతకాయల విజయ్‌కు నాతవరం నాయకుల అభినందనలు.....



**నాతవరం,పెన్ పవర్ జూన్ (08)**:తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన చింతకాయల విజయ్‌ను సోమవారం విజయవాడలో నాతవరం మండల టీడీపీ నాయకులు కలిసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మాజీ మండల యూత్ అధ్యక్షులు శెట్టి లోని తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చింతకాయల విజయ్ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక కావడం పార్టీ కార్యకర్తలు,నాయకులు, యువతకు గర్వకారణమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ రాజ్యసభలో ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం చింతకాయల విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో విజయ్‌తో పాటు ఆయన సోదరుడు, నర్సీపట్నం మాజీ కౌన్సిలర్ యువ నాయకుడు రాజేష్ కూడా పాల్గొన్నారు.

# బోరు కొట్టి ఏడాది.. నీటి జాడే లేదు!

### దాహంతో అల్లాడుతున్న గ్రామాలు.. గ్రీవెన్స్‌లో గోడు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్,జూన్ 8:**మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని ఈదులుబంద, చేలకవీధి గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో మోటార్ బోర్లు తవ్వి సంవత్సరం గడిచినా ఇప్పటివరకు నీటి సరఫరా పనులు ప్రారంభించకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్సీపీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పాతూను లక్ష్మణ్ వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఈ మేరకు మండల ఎంపీడీవో బిహెచ్వి రమణబాబుతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ కళ్యాణ్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.గ్రామస్తుల తరఫున నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయించినట్లు పాతూను లక్ష్మణ్ పేర్కొన్నారు.

## గ్రామసభ అనుమతి లేకుండా చీఎ-516జు పనులు: గ్రామస్తుల ఆందోళన



**జి.మాడుగుల, పెన్ పవర్ జూన్ (8)** గంగరాజు మాడుగుల మండలం పి.జి.మాడుగుల గ్రామ ప్రజలు జాతీయ రహదారి (చీఎ-516జు) నిర్మాణ పనులపై మండల గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామసభ అనుమతి లేకుండానే సంతబయలు మార్కెట్ యార్డు ప్రాంతంలో రహదారి కొలతలు మార్చి పనులు చేపడుతున్నారని ఆరోపించారు.

అలాగే పి.జి.మాడుగుల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని తవ్వి అస్తవ్యస్తంగా వదిలివేయడంతో గ్రామ ప్రజల రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో అత్యవసర వైద్య సేవలు, విద్యార్థుల రవాణా, నిత్యావసర వస్తువుల సరఫరా, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు.

గ్రామసభ అనుమతి లేకుండా పనుల్లో మార్పులు చేయడం పెసా చట్టం స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, కొలతల మార్పులపై విచారణ జరపడం, గ్రామానికి వెళ్లే రహదారిని వెంటనే పునరుద్ధరించడం, ప్రజా విచారణ నిర్వహించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## తీగలమెట్టలో తాగునీటి సౌకర్యం ప్రారంభం



**జి.మాడుగుల, పెన్ పవర్ జూన్ (8)** జి.మాడుగుల గ్రామపంచాయతీ పరిధిలోని తీగలమెట్ట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఖజూస్త్రశీశ్రీస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోరు, మోటారు, వాటర్ ట్యాంకు మరియు కొళాయి కనెక్షన్లను ఆదివారం ప్రారంభించారు. సంస్థ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, డెవలప్మెంట్ మేనేజర్ కరుణకుమార్ సహకారంతో బోరు తవ్వి, మోటారు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు తాగునీరు అందేలా కొళాయి కనెక్షన్లు కల్పించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జి.మాడుగుల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ జి. రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డి. విజయరాజు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కిముడు రాంబాబు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజల నీటి ఇబ్బందులు తొలగి, స్వచ్ఛమైన తాగునీరు అందనున్నట్లు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# తీములబంధ--కుంకుమపూడి రహదారికి మరమ్మతులు చేపట్టాలి

### ఎంపీడీవోకు బీజేపీ నేతల వినతిపత్రం

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 8:** మండలంలోని జీకే వీధి పంచాయతీ పరిధిలో తీములబంధ నుంచి కుంకుమపూడి వరకు ఉన్న రహదారి గత వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిని అస్తవ్యస్తంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం మండల ఎంపీడీవో బిహెచ్వి రమణ బాబుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రహదారి పలు చోట్ల కోతకు గురికావడంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టతరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాకురు శేఖర్, టీడీపీ నాయకులు ముక్కలి మహేష్, బీజేపీ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు మచ్చరాస రామ్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"

టౌన్ హాల్ సమావేశం విజయం



**ములగాడ, పెన్ పవర్, జూన్ 08 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజక వర్గంలోని శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో సోమవారం టౌన్ హాల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ అధ్యక్షత వహిం చారు. కార్యక్రమానికి మాజీ మంత్రి , విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు , నియోజకవర్గ పరిశీలకు డు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కార్యక్రమానికి ముందు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ సందర్శించి పరిశీలించారు. అనంతరం జరిగిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఎన్నికల హామీల అమలు, ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమా లు, యువత మరియు వివిధ వర్గాలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా ప్రస్తావిం చారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాల ని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పా రు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు కేకే రాజు మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.1,500, యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలు కాలేదని ఆరోపించారు.పార్టీ పరిశీల కుడు జహీర్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ బలో పేతం, ప్రజా సమస్యలపై పోరాటం మరియు భవిష్యత్ కార్యాచరణపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వర రావు, కాలిదిండి బద్రీనాథ్, పిల్లా కన్నబాబు, వార్డు అధ్యక్షులు, పార్టీ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మహిళా, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, సోషల్ మీడి యా సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి, రహదారి సౌకర్యానికి వినతిపత్రం


- తర్లగూడలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలి.
- మండల వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 08.** మండలంలో గల మారుమూల రంగబాయలు, వనగుమ్మ పంచాయతీల గ్రామాల మంచినీటి, రహదారి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో నిర్వహించు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని సమర్పించినట్లు మండల వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ.. వనగుమ్మ పంచాయతీలో గల తర్లగూడలో కల్వర్టు మరియు రహదారి నిర్మించాలని, అదేవిధంగా వనగుమలో మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. రంగబాయలు పంచాయతీకి సంబంధించి మల్లీ పాదోర్ తదితర గ్రామాలలో గల సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్ లో వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆమె తెలిపారు.

## మండలంలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

స్థానిక ఎన్నికలే లక్ష్యం... బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 9:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వ ఆదేశాల మేరకు గూడెంకొత్తవీధి మండల బీజేపీ సమావేశం సోమవారం మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కదుల శ్రీనివాసరావు మండల ఇన్‌చార్జిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు సమర్థులైన అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వమే అధికంగా నిధులు అందిస్తోందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా మండల యువ మోర్చా అధ్యక్షుడిగా బౌడు సతీష్ దొర, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా లకే రాము, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మరి బాబును నియమించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జీకేవీధి ఎంపీటీసీ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల రాజేశ్వరి, సీనియర్ నాయకులు బోంద్ల చిరంజీవి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి చల్లంగి అచ్యుత్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి లకే ప్రసాద్, జిల్లా గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు మచ్చరస రామ్ కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షురాలు బూడిద ధారలమ్మ, గడుతూరి రాజ్‌కోటి, మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి గెమ్మెల త్రినాథ్, కోర్ర భాస్కర్, బూడిద పెద్దబ్బాయి, బోడు వెంకటరమణ, ఎం. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో గంటా కలుషిత మంచినీటి సరఫరాపై ఆగ్రహం

**భీమిలి, పెన్ పవర్, జూన్ 8 :** భీమిలి మండల పరిషత్ ఆవరణలో నూతనం గా నిర్మించిన భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ భవనంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ (సీవీఏపీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ 2వ వార్డు పరిధిలోని సంతపేట సమీపంలో పైప్‌లైన్ ద్వారా కలుషిత నీరు వస్తోందని స్థానికులు ఒక బాటిల్‌లో నీటిని తీసుకువచ్చి ఎమ్మెల్యేకు చూపించారు. దీనిపై స్పందించిన గంటా శ్రీనివాసరావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కలుషిత నీటి సరఫరాను నిలిపివేసి, ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించాలని ఆదేశించారు. అలాగే యుద్ధప్రాతిపదికన పైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టాలని సూచించా రు.బిల్లాలమెట్ట హౌసింగ్ కాలనీలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదులు అందగా, తానే స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ పలువురు వినతిపత్రాలు సమర్పించా రు. మజ్జిపేటలో సాగు చేస్తున్న రైతులు, పట్టా దారుల మధ్య నెలకొన్న వివాదం, రీ–సర్వేలో జరుగుతున్న పొరపాట్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అలాగే జీవీఎంసీ దుకాణాలకు అడ్డంగా ఉంచిన కంటైనర్‌ను, అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఎమ్మార్వో పి. రామారావు, ఎంపీడీఓ నరసింహారావు, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్ నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, కంటుభుక్త రామానాయుడు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, కొప్పల కృష్ణ, జెర్రిపోతుల ప్రసాద్, గరికిన ఎల్లాజీ, చురకల రమణ, దండి వెంకటేష్, కనకల అప్పలనాయుడు, లొడగల అప్పారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం:టిడిపి వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి సర్వం కోల్పోయిన కుటుంబం



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్ 8:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి సర్వం కోల్పోయిన బాధితు కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన13వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు.తన వంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. 13వ వార్డు, భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న సుబ్బిరెడ్డి నాగరాజు కుటుంబం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయి వీధిన పడ్డారు. జరిగిన సంఘటన ఎమ్మెల్యే వెలగపూడి దృష్టికి తీసుకువెళ్లగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి నిరాశ్రయులైన బాధితులు సుబ్బిరెడ్డి నాగరాజు కుటుంబాన్ని అధికారులతో కలిసి పరామర్శించిన వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు, అధికారులతో మాట్లాడి ఆదుకుంటామన్నారు.

## అన్ని కోణాల నుంచి ఆలోచించి సమస్యలకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 08 :** ప్రజల నుంచి వచ్చే వినతులను సమగ్రంగా పరిశీలించి, అన్ని కోణాల నుంచి ఆలోచించి సమస్యలకు సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సేవల అందుబాటు, ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్ మాట్లాడుతూ, జీవీఎంసీ పరిధిలో వచ్చే ఫిర్యా దులు మరియు వాటి పరిష్కారంలో నాణ్యత లోపించడం వల్ల జిల్లా ర్యాంకింగ్‌పై ప్రభావం పడుతోందని అన్నారు. సాధారణ అధికార యంత్రాంగంతో పాటు జీవీఎంసీ సిబ్బంది కూడా ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తేనే ఫలితాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏడీసీ సత్యవేణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 331 వినతులు అందాయి. వాటిలోరెవెన్యూ శాఖకు సంబంధించినవి 79 జీవీఎంసీకి సంబంధించినవి 96 పోలీసు శాఖకు సంబంధించినవి 25 ఇతర శాఖల కు సంబంధించినవి 31 ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పరిష్కరిం చి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# జనసైన మండలస్థాయి సమావేశం



- స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి
- కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ బండారు శ్రీనివాస్

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 08;** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైని కులు సిద్ధం కావాలని కొత్త పేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు శ్రీకృష్ణదేవరాయలు కాపు కల్యాణమండపంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన జనసేన మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో తమ సత్తా చాటేందుకు సిద్ధం కావాలన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి తమ పార్టీ సైనికులు గెలుపునకు కృషి చేయాలన్నారు. అందరూ సమన్వయంతో సంఘటితంగా కూటమి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి అందరూ సమష్టిగా పనిచేయాలని,మండలంలోని 18 గ్రామాల్లో జనసేన పటిష్టతకు కృషి చేయాలన్నారు. జనసైనికులు, వీరమహిళలు, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఒకే అరటి చెట్టుకు రెండు గెలలు..



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 8 :** మండలంలోని వంచుల పంచాయతీ పరిధిలోని ఏబులం కోడిసింగి గ్రామంలో అరుదైన ప్రకృతి వింత చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కంకిపాటి రాజు పడాల్ తన ఇంటి పెరట్లో పెంచుతున్న ఒకే అరటి చెట్టుకు ఏకంగా రెండు గెలలు రావడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. సాధారణంగా ఒక అరటి చెట్టుకు ఒకే గెల వస్తుండగా, ఈ చెట్టుకు రెండు గెలలు రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఆ అరటి చెట్టును చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకే అరటి చెట్టుకు రెండు గెలలు రావడం గురించి విన్నామని, కానీ ప్రత్యక్షంగా చూడటం ఇదే మొదటిసారి అని గ్రామస్తులు చెబుతున్నారు.ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయని, తమ గ్రామంలో ఈ వింత కనిపించడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ అరటి చెట్టు స్థానిక ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది.

## రాజముద్ర తో పట్టాల పంపిణీ

టీడీపీ యూనిట్ ఇంఛార్జ్ వారబోయిని.బొంజుబాబు



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 8 :** అల్లూరి సీతారాముల జిల్లా హుకుంపేట మండలం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మరియు అరకు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర ఆదేశాలు మేరకు గత ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి ఫోటో పెట్టి రైతు సోదరులకు మభ్యపెట్టి అరకొర పథకాలు ఇచ్చి ఒక్క పెన్షన్ పథకం 1000 రూపాయలు ఇవ్వడానికి ఐదూ సంవత్సరాల కాలం అయింది అని, సర్పంచ్ లకు గుర్తింపు లేదు ఒక ఎమ్మెల్యే కి గుర్తింపు లేదు, ఒక అభివృద్ధి లేదు, పరిశ్రమలు లేదు, ఉద్యోగాలు లేవు, రాష్ట్ర మొత్తం విధ్వంసం సృష్టించారు, రాష్ట్రంలో అతి నేర చరిత్ర కలిగిన పార్టీ వైసీపీ గొడ్డలి పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొనిదెల. పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ఫోటో తీసేసి రాజముద్ర తో, పట్టాలో వారి సొంత ఫోటో పెట్టి పట్టాలు పంపిణీ చేశారు అని యూనిట్ ఇంఛార్జ్ దొర బోయిన,బొంజుబాబు అన్నారు , ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బడ్నాయిని.బాల్లన్న,ఉప అధ్యక్షుడు బాకూరు.కొండబాబు, హుకుంపేట మండలం తహ్సీల్దారు, పి మోహన్ రావు, బూత్ ఇంచార్జ్ సోమేలి.శంకర్ మరియు రైతులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 79 ఫిర్యాదుల స్వీకరణ





ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 8:** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ప్రజల నుంచి మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు.స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించినవి 26, కుటుంబ కలహాలకు సంబంధించినవి 25 కాగా, ఇతర విభాగాలకు చెందినవి 28 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రతి ఫిర్యాదుపై ఏడు రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపడంతో పాటు పూర్తి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని సూచించారు.ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను న్యాయపరంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువవుతూ,వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలను అందించేందుకు కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.




## కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ





**కాకినాడ, పెన్ పవర్ జూన్ 8:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే అర్జీదారులకు కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా అర్జీదారులకు మజ్జిగ అందజేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీంతో చలివేంద్రంలో అందించిన మజ్జిగ సేవించి అర్జీదారులు ఉపశమనం పొందారు.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఇటీవల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి కార్యవర్గ సభ్యులను అభినందించిన విషయం తెలిసిందే. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మోహన్, కోశాధికారి చైతన్య, సభ్యులు గోపి తదితరులు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు మజ్జిగ, సాధారణ రోజుల్లో మంచినీరు అందిస్తున్నామని తెలిపారు.

కాకినాడ నగర పాత్రికేయులు సామాజిక బాధ్యతతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుర్రాని, సూర్య నారాయణ,ప్రసాద్,శ్రీధర్,చిన్న, సాయి,బాబ్జి,వినయ్,శ్రీనివాస్, గుండు శ్రీను, సోనీ,సురేష్,జగదీష్ తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ లిసా గిల్ ప్రత్యేక పూజలు





**అన్నవరం, పెన్ పవర్ జూన్ 08:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (చీఫ్ జస్టిస్) శ్రీమతి జస్టిస్ లిసా గిల్ దర్శించుకున్నారు. సోమవారం స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన జస్టిస్ లిసా గిల్ దేవస్థానం అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.

?అనంతరం జస్టిస్ లిసా గిల్ శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు . దర్శనానంతరం వేద పండితులు జస్టిస్ లిసా గిల్ వేద మంత్రోచ్చారణలతో వేద ఆశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి మంజులా దేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏ ఈ ఓ ) శ్రీనివాసరావు చీఫ్ జస్టిస్ కి స్వామివారి శేషవస్త్రం కప్పి, చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఆలయ సూపరెండెంట్ పప్పుల రమణ, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడిలో అంగన్‌వాడీ టీచర్లకు 'నవచేతన' శిక్షణ.

- ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.
- జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ,ఎం పూర్ణిమ.



**కిర్లంపూడి,పెన్ పవర్,జూన్ 08:** రాష్ట్రంలో ప్రతి చిన్నారి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ,ఎం పూర్ణిమ అన్నారు. రాష్ట్రంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన 'నవచేతన' కార్యక్రమంలో భాగంగా, పుట్టినప్పటి నుంచి ఆరేళ్ల లోపు పిల్లల ఎదుగుదలను కృత్రిమ మేధతో పరిశీలించే పద్ధతులపై అంగన్‌వాడీ టీచర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి మండలంలోని 42 మంది టీచర్లకు బూరుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణలో 'నవచేతన' చరవాణి సాధనం ద్వారా పిల్లల ఎదుగుదలను శాస్త్రీయంగా అంచనా వేయడం, ఎదుగుదలలో జాప్యాలను తొలిదశలోనే గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు. వైద్యురాలు, టి.సాయి హేమాంజలి మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో తగిన పోషణ, ఆరోగ్య సంరక్షణ, నేర్చుకునే అవకాశాలు కల్పిస్తే వారి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని చెప్పారు. 'నవచేతన' ద్వారా పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషకాహార లేమి, ఎదుగుదల జాప్యాలు, దివ్యాంగతలు అనే 4 రకాల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన సేవలకు అనుసంధానం చేయవచ్చని వివరించారు.పూర్ణిమ మాట్లాడుతూ, 'నవచేతన' అనేది కేవలం పరిశీలన సాధనం మాత్రమేనని, ఇది తుది నిర్ధారణ కాదని, తుది నిర్ధారణ వైద్య నిపుణులే చేస్తారని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను, చిన్నారుల సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలోపర్యవేక్షకులు అమ్మాజీ, సునీత, బూసమ్మ, కరీమున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది నిరసనలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 8:** రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక రెవెన్యూ సిబ్బంది నలబ్యాడ్జీలతో విధులకు హాజరై సోమవారం నిరసన తెలిపారు అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగానే ఏలేశ్వరం రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వీఆర్వో మున్సిపల్ హౌసింగ్ అసోసియేషన్ నాయకులపై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని, సస్పెన్షన్ ఆదేశాలను వెంటనే రద్దు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ నెల 11వ తేదీన (గురువారం) జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ప్రకటించింది. అలాగే జేఏసీ నాయకులు విడుదల చేసిన ప్రకటనలో, రెవెన్యూ సిబ్బంది పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆందోళన కలిగిస్తోందన్నారు. సమస్యల పరిష్కారానికి చర్చలు జరపకుండా క్రమశిక్షణా చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదని విమర్శించారు.నిరసనలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించనున్నారని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నాయని వెల్లడించారు. అలాగే జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు, డివిజన్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు....



**శంకవరం పెన్ పవర్ 08 జూన్ :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం ఎన్ కన్వెన్షన్ హాల్లో వైసీపీ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం కీ ముద్రగడ గిరి బాబు అధ్యక్షుడు గా, హాజరై అయ్యారు. ఈ కార్యక్రమం లో భరత్ మాట్లాదతూ అబధపు హామీలతో ప్రజలను మోసం చేసి పరిపాలన చేస్తున్నారని తెలిపారు నాలుగు మండలాల కన్వీనర్స్, వైస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏడీ సర్వే రొనంకి కూర్మనాథ్





**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 8:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఏడీ సర్వే, డీఎస్ఎల్ఆర్ రొనంకి కూర్మనాథ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థాన అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభంతో స్వాగతించిన అర్చకులు, అనంతరం స్వామివారి గర్భగుడికి తీసుకువెళ్లి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, క్షేత్ర మహిమ, ఇక్కడ జరిగే నిత్యకైంకర్యాల గురించి అర్చకులు ఆయనకు వివరించారు.

దర్శనానంతరం రొనంకి కూర్మనాథ్ ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపి దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. వాడపల్లి క్షేత్రం రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా విశేష గుర్తింపు పొందిందని, భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ అధికారి వెంకటరాజు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రొనంకి కూర్మనాథ్ ఆకాంక్షించారు.

కోనసీమ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందిస్తున్న వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ప్రత్యేక పర్వదినాలు, ఉత్సవాల సందర్భంగా ఆలయం భక్తజన సందోహంతో కళకళలాడుతుంటుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందడం విశేషంగా నిలిచింది.

## రెవెన్యూ ఉద్యోగుల నిరసన.. బాధ్యులపై చర్యల డిమాండ్



**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 8:**కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో ఎం.డి. హుస్సేన్ పని ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల్లో తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో ఉద్యోగులపై రోజురోజుకూ పెరుగుతున్న పనిభారం, మానసిక ఒత్తిడి కారణంగా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.డి. హుస్సేన్ ఆత్మహత్య ఘటన దురదృష్టకరమని పేర్కొంటూ, ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని, తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నిరసన కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారుల మండల అధ్యక్షుడు శేషగిరి బాబు, కార్యదర్శి సురేష్, గ్రామ సర్వేయర్ హేమంత్ సాయి, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ లోవరాజు తదితరులు పాల్గొని ఎం.డి. హుస్సేన్ చిత్రపటానికి నివాళులర్పించి సంఘీభావం ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదములో వ్యక్తి మృతి

**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 8:**రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం

సోమవారం తెల్లవారుజామ 4:45 సమయంలో గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన మృతుడు రాండ బుల్లయ్య, తండ్రి చిన్న యేసు, వయసు (35), అనువారు ట్రాక్టర్ ఫై పొలం దున్నడం నిమిత్తము మురారి నుండి రాజమండ్రి వైపు వెళ్తుండగా జగ్గంపేట నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వే గంగా ఇటువంటి హారన్ కొట్టకుండా వెనుక నుండి ట్రాక్టర్ ఢీకొట్టగా రోడ్డుపై పడి బలమైన గాయాలు కాగా రామ బండ్ల బుల్లయ్య అక్కడికక్కడే చనిపోయినట్లు మృతుడు భార్య ఇచ్చిన రిపోర్ట్ పై గండేపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జిఎస్ఎన్ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎ ఐ సి టి ఇ సెల్ఫ్-స్పాన్సర్డ్ యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ 2 వర్క్‌షాప్





**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 8:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నోడల్ సెంటర్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఈనెల 8 నుండి 15 వరకు జరిగే ఎ ఐ సి టి ఇ సెల్ఫ్-స్పాన్సర్డ్ యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ 2 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం.బి. శ్రీనివాస్,గౌరవ అతిథులు డాక్టర్ ఎలా మనోజ్ దెధియా, డాక్టర్ సునీత, మరియు శ్రీమతి రాఘవమ్మ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన కార్యక్రమంలో

ఆధునిక విద్య మరియు వృత్తిపరమైన జీవితంలో మానవీయ విలువల యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మొత్తం 96 మంది నమోదు చేసుకోగా, మొదటి రోజు 70 మంది ప్రతినిధులు పాల్గొని తమ భాగ స్వామ్యాన్ని అందించారు. అధ్యాపకులు మరియు విద్యార్థులలో నైతిక అవగాహన, సమగ్ర అభివృద్ధి మరియు విలువలతో కూడిన విద్యను పెంపొందించడమే ఈ 8 రోజుల వర్క్‌షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని నిర్వాహకులు అన్నారు. యూనివర్సల్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. వాసంతి, మరియు కో-కో ఆర్డినేటర్ డాక్టర్ పి. గంగాధరరావు ల నేతృత్వంలో మొదటి రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# దుర్గమ్మ గుడికి ఫ్యాన్లను బహుకరించిన ప్రత్తిపాడు బీసీవై పార్టీ కన్వీనర్ శివ కమార్ యాదవ్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 8:** మండల పరిధి లింగంపర్తి గ్రామంలో గల దుర్గమ్మ గుడికి ప్రత్తిపాడు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ కన్వీనర్ గొంప శివ కమార్ యాదవ్ సోమవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో సి రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, కోన గంగాధర్, గంగి నాగేశ్వరరావు, పితాని శ్రీనివాస్ , గొల్ల శ్రీనివాస్, కర్రీ వీరబాబు, గోపి పంతులు, సాయి పంతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు 'నవచేతన' శిక్షణ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 8:** రాష్ట్రంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి చిన్నారి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన 'నవచేతన' కార్యక్రమంలో భాగంగా పుట్టినప్పటి నుంచి ఆరేళ్ల లోపు పిల్లల ఎదుగుదలను కృత్రిమ మేధతో పరిశీలించే పద్ధతులపై అంగన్‌వాడీ టీచర్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. జగ్గంపేట మండలంలోని 60 మంది టీచర్లకు రాజపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించినట్లు శిశు అభివృద్ధి పథక అధికారిణి పూర్ణిమ తెలిపారు. ఈ శిక్షణలో 'నవచేతన' చరవాణి సాధనం ద్వారా పిల్లల ఎదుగుదలను శాస్త్రీయంగా అంచనా వేయడం, ఎదుగుదలలో జాప్యాలను తొలిదశలోనే గుర్తించే విధానాలపై అవగాహన కల్పించారు. రాజుపూడి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పూజ మాట్లాడుతూ పిల్లల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో తగిన పోషణ, ఆరోగ్య సంరక్షణ, నేర్చుకునే అవకాశాలు కల్పిస్తే వారి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని చెప్పారు. 'నవచేతన' ద్వారా పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషకాహార లేమి, ఎదుగుదల జాప్యాలు, దివ్యాంగతలు అనే 4 రకాల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన సేవలకు అనుసంధానం చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు అమ్మాజీ, సునీత, బూసమ్మ, కరీమున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ బీచ్‌లో పరిశుభ్రతా కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్ జూన్ 8:** ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో విస్తృత స్థాయిలో పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల, ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు,స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని సముద్ర తీర పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియాకు చెందిన రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ విభాగానికి చెందిన డాక్టర్ కె. నరసింహమూర్తి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు,ఫిషరీస్,ఆక్వాకల్చర్ విభాగ విద్యార్థులు,కాకినాడ పీఆర్ కళాశాల అధ్యాపకులు పాల్గొని ఎన్టీఆర్ బీచ్‌లో చెత్త తొలగింపు చేపట్టారు. కార్యక్రమాన్ని రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టిబాబు,ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.బి.ఎల్.నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్రాలు,తీర ప్రాంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జీవ వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సుమారు ఒక కిలోమీటరు మేర బీచ్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. జనపనార సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు సీసాలు,పాత వస్త్రాలు,చెప్పులు, థర్మకోల్ వస్తువులు,ఆహార పదార్థాల కవర్లు, కాగితాలు తదితర చెత్తను సేకరించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త తరలింపు వాహనం ద్వారా వాటిని డంపింగ్ యార్డుకు తరలించారు. కొచ్చిన్ కేంద్రంగా పనిచేస్తున్న ఓషన్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు తీర ప్రాంతాల్లో ఈ బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించబడగా,కాకినాడలో కూడా విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సామాజిక బాధ్యతలో భాగంగా 90.8 ఎఫ్ఎం "మన ఊరు మన రేడియో రేడియో అల" ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మొత్తంగా సుమారు 150 కిలోల చెత్తను సేకరించి బీచ్‌ను పరిశుభ్రంగా మార్చారు. కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగానికి చెందిన జి.భువన్ తేజ,ఎం. రాజు,పీఆర్ కళాశాలకు చెందిన డాక్టర్ టి.వెంకటేశ్వరరావు,అధ్యాపకులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సముద్రాల పరిరక్షణ,పర్యావరణ సంరక్షణపై యువతలో చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించింది.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి అధికారుల తక్షణ చర్యలు



**గండేపల్లి, పెన్ పవర్, జూన్ 8:**యల్లమిల్లి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించారు.

యల్లమిల్లి గ్రామ తెదేపా అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో పద్మజా రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీరు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీరు మరియు సిబ్బంది సోమవారం గ్రామంలో పర్యటించారు.

గ్రామ చెరువు వద్ద ఉన్న బోరుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు, గండేపల్లి నుండి గ్రామానికి వచ్చే ప్రధాన పైపులైనుకు మరమ్మతులు చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.

త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జ్యోతుల నెహ్రూ ఇచ్చిన ఆదేశాలతో అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామానికి నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన జ్యోతుల నెహ్రూకు యల్లమిల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి, మండల అధికారులు, విద్యుత్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ అధికారిపై పని ఒత్తిడి విషాదం..


**ఒత్తిడులు తగ్గించాలని కాజులూరులో వీఆర్వోలు, వీఆర్ఏల నిరసన**





**కాజులూరు, పెన్ పవర్ జూన్ 8:**కర్నూలు జిల్లా కర్నూలు మండలానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) మహ్మద్ హుస్సేన్ అధికారుల పని ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగువ స్థాయి అధికారులపై పెరుగుతున్న పని భారం, అధికారుల ఒత్తిడులను తగ్గించాలని, మరణించిన మహ్మద్ హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మూడు రోజుల నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం కాజులూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాజులూరు మండల గ్రామ రెవెన్యూ వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పలువురు సిబ్బంది పాల్గొని తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ,గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై అధిక పని భారం, నిరంతర ఒత్తిడులు,లక్ష్యాల పేరుతో వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులే మహ్మద్ హుస్సేన్ వంటి ఉద్యోగులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దిగువ స్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని,వారికి అనుకూలమైన పని వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ జి.ఆర్. ఠాగూర్‌కు వీఆర్వోలు, వీఆర్ఏలు అందజేశారు. మరణించిన మహ్మద్ హుస్సేన్ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూన్ 9న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట, జూన్ 10న రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండలానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరరావు,పట్టాభి, రాధాకృష్ణ,సుబ్రహ్మణ్యం,శ్రావణి, వరలక్ష్మీ, సత్యనారాయణ,విష్ణు, సూరిబాబు,లోవరాజు,ధరణి, ప్రియాంక, శివ,రాయుడు,శ్రీనివాస్, శ్రీరాములు, గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గండేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్వోల నిరసన



**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 8:**గండేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోలు, వీఆర్ఏలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయ్ జేఏసీ పిలుపుమేరకు కర్నూలులో ఇటీవల ఆత్మీయత చేసుకున్న వీఆర్వో హుస్సేన్ కు సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. హుస్సేన్ ఆత్మహత్యకు కారకులైన అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే హుస్సేన్ భార్యా పిల్లలకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాశీ చేపట్టినట్లు తెలిపారు. అలాగే పని ఒత్తిడి కారణంగా వీఆర్వోలు వీఆర్ఏలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో విఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com